# Phone call between Prime Minister Shri Narendra Modi and H.E. Gotabaya Rajapaksa, the President of Sri Lanka

March 13, 2021

---

# ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ మరియు శ్రీ లంక అధ్యక్షుడు గౌరవనీయులు శ్రీ గోటబయ రాజపక్స మధ్య టెలిఫోన్ సంభాషణ

**మార్చి 13, 2021**

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ, ఈ రోజు, శ్రీ లంక అధ్యక్షుడు గౌరవనీయులు శ్రీ గోటబయ రాజపక్స తో టెలిఫోనులో మాట్లాడారు.

ఈ సందర్భంగా ఇరువురు నాయకులు, సమయోచిత పరిణామాలతో పాటు, ద్వైపాక్షిక, బహుపాక్షిక వేదికలలో ఇరు దేశాల మధ్య కొనసాగుతున్న సహకారాన్ని సమీక్షించారు. కొనసాగుతున్న కోవిడ్-19 సవాళ్ళ నేపథ్యంతో సహా సంబంధిత అధికారుల మధ్య క్రమం తప్పకుండా సంబంధాలు కొనసాగించడానికి వారు అంగీకరించారు.

పొరుగు దేశాలకు మొదటి ప్రాధాన్యత అనే భారతదేశ విధానం గురించి, ఈ సందర్భంగా, ప్రధానమంత్రి, శ్రీలంక కు మరోసారి తెలియజేశారు.

**న్యూఢిల్లీ**
**మార్చి 13, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.